


19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 17 నవంబర్ 2025 పేజీలు 11


### పార్టీలపరంగా రిజర్వేషన్లు కల్పిస్తే ..

# రాష్ట్రం అగ్నిగుండమే

● రన్ ఫర్ సోషల్ జస్టిస్ ర్యాలీలో బీసీ నేతల ఆగ్రహం ● ప్రభుత్వం బిసి రిజర్వేషన్లు పెంచాకనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి ● తొందర పడి ఎన్నికలు పెడితే కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు ● తక్షణమే అఖిలపక్షంతో సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ జరపాలి ● పార్టీ పరంగా ఇస్తే ఒప్పుకోం.. చట్టబద్ధమైన రిజర్వేషన్లు కావల్సిందే ● జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీసీ వాదమే కాంగ్రెస్‌ను గెలిపించింది ● నేడు జరిగే రాష్ట్ర క్యాబినెట్‌లో ఢిల్లీకి వెళ్లే అఖిల పక్షం తేదీని ప్రకటించాలి ● బీసీల రిజర్వేషన్‌లో బిజెపి వ్యతిరేకతే జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ గల్లంతు ● ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రిజర్వేషన్ల బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపాలి ● బీసీ రిజర్వేషన్లపై డిసెంబర్ మొదటి వారంలోపార్లమెంట్ ను ముట్టడిస్తాం ● ర్యాలీలో బీసీ జేపీసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ వి హనుమంతరావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, గుజ్జ కృష్ణల ధ్వజం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తొందరపడి బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ముందుకెళితే బీసీల అగ్రహానికి గురికావాల్సి వస్తుందని,నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల సాధనకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడానికి, ఢిల్లీకి అఖిలపక్షం తీసుక వెళ్ళడానికి నిర్ణయం తీసుకోవాలని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా, ఆదివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రన్ ఫర్ సోషల్ జస్టిస్ పేరుతో 33 జిల్లాల్లో 119 నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో బీసీలు పెద్ద ఎత్తున రన్ నిర్వహించారు. దీనిలో భాగంగా హైదరాబాద్, బషీర్బాగ్ కూడలి లో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు రన్ ను నిర్వహించారు. వందలాది మంది బీసీ ఉద్యమకారులు రన్ లో పాల్గొని దారి పొడుగునా బీసీ రిజర్వేషన్లను కల్పించాలని, రాజ్యాంగ సవరణ చేయాలని, రిజర్వేషన్లు పెంచాకనే స్థానిక సంస్థల ఎన్నిక నిర్వహించాలని, ఉద్యమకారులు పెద్దపెట్టున నినదించారు.

మిగతా 2లో

## అసదుద్దీన్ ఓవైసీని కలిసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయం నేపథ్యంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఏఐఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపఎన్నికల్లో ఎంఐఎం పార్టీ ప్రకటించిన పూర్తి మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతూ నవీన్ యాదవ్ ఓవైసీ కి పుష్పగుచ్ఛం అందించారు. నవీన్ యాదవ్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పార్టీ పోషించిన కీలక పాత్ర విజయానికి బలమైందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజల అభివృద్ధి, మైనార్టీల సంక్షేమం కోసం భవిష్యత్‌లో మరింత కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు కూడా పాల్గొన్నారు.

### భారత ఉప రాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్‌కు

# ఘన స్వాగతం పలికిన రాష్ట్ర గవర్నర్

#### రాష్ట్ర ముఖ్యమంత్రి-కేంద్ర-రాష్ట్ర మంత్రులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పర్యటన నిమిత్తం ఆదివారం బేగంపేట విమానాశ్రయానికి విచ్చేసిన భారత ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్‌ను విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి,కేంద్ర మంత్రులు బండి సంజయ్‌కుమార్ ,జి.కిషన్‌రెడ్డి,నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిలు మర్యాదపూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా భారత ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి, ఘన స్వాగతం పలికిన వారిలో

మిగతా 2లో

# వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం

#### ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : ఆధ్యాత్మికత, ఐక్యతకు స్నేహ భావాలకు కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ప్రతీకలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో ఆర్యవైశ్య సంఘం వారి వనభోజన మహోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.కార్తీక మాస వనభోజన మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు సభ్యుల మధ్య సోదర భావాలు పెంపొందు తాయన్నారు. ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటానని, తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని, అన్ని విధాలుగా అందరికి అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.

**బీరంగూడ లో వనభోజన మహోత్సవం..** బీరంగూడలో కాకతీయ కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజన మహోత్సవం లో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబు రావు లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం,కమ్మ సంఘం సభ్యులు,ప్రతినిధులు, సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# పార్టీలపరంగా రిజర్వేషన్లు కల్పిస్తే .. రాష్ట్రం అగ్నిగుండమే

**మొదటి పేజి తరువాయి :** ఈ రన్ లో మాజీ ఎంపీ వి హనుమంతరావు, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, చీఫ్ కో ఆర్డినేటర్ గజ్జ కృష్ణ, కో ఆర్డినేటర్ కులకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మొదటగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నా , కేంద్ర ప్రభుత్వం పై ఒక రాజకీయ కార్యచరణ నిర్ణయించాలని కోరారు. డిసెంబర్ 1 నుండి జరిగే పార్లమెంటు సమావేశాలు కేంద్రంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని, ఇండియా కూటమి ద్వారా పార్లమెంటును స్తంభింప చేయాలనీ, అఖిలపక్షంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ప్రధాని పై ఒత్తిడి పెంచాలనీ ఆయన డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచకుండా, అఖిలపక్షాన్ని తీసుకు వెళ్లకుండా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గెలిచామనే సాకుతో స్థానిక సంస్థల ఎన్నికల కు వెళతామంటే బీసీలను నమ్మించి మోసం చేయడమే అవుతుందని ఆయన ఆరోపించారు ఇంకో 14 రోజులు ప్రభుత్వం ఓపిక పడితే పార్లమెంటు సమావేశాల్లో బీసీ బిల్లును ఆమోదించని బిజెపిని బీసీ సమాజం ముందు దోషిగా నిలబెట్టి అవకాశం కాంగ్రెస్ కోల్పోతుందని ఆయన అన్నారు రిజర్వేషన్లపై బీజేపీ ద్వంద వైఖరి వీడి, ఇప్పటికైనా డిసెంబర్ మొదటి వారం నుండి జరిగే పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించకుంటే వేలాది మందితో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి పార్లమెంటు ముట్టడిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లు ఇప్పుడు అమలు కాకుంటే భవిష్యత్తులో ఇంకెప్పుడు అమలు జరిగే పరిస్థితి లేదని, బీసీ రిజర్వేషన్ల పై బిజెపి తో కాంగ్రెస్ తరపున పోరాడుతామని ఆయన తెలిపారు . రిజర్వేషన్లపై స్పష్టత రాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ వద్దని సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన విజ్ఞప్తి చేశారు . మాజీ మంత్రి వి . శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సర్పంచ్ ఎన్నికలు ఆగిపోతే కేంద్రం నుండి రావలసిన నిధులు రావడం లేదని చెబుతున్న ప్రభుత్వం లక్షల కోట్ల బడ్జెట్లో 30 వేల కోట్లు ఆగిపోతే వచ్చే నష్టం ఏముంటుందని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్రంతో కొట్లాడ డానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైతే, టిఆర్ఎస్ పార్టీ కూడా ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తుందన్నారు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జేఏసీ చేస్తున్న ఉద్యమంతో కలిపి నడుస్తామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చేవరకు బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు .ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ చీఫ్ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, కోఆర్డినేటర్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, సంచార జాతుల సంఘం అధ్యక్షులు వీరస్వామి, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మ, సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దిటి మల్లయ్య, వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, బీసీ సంఘాల నేతలు ఈడిగ శ్రీనివాస్ గౌడ్, వరికుప్పల మధు,ఇ నిరంజన్,కవుల జగన్నాథం, పాలకూరి కిరణ్ గౌడ్, మాదేశి రాజేందర్, తారకేశ్వరి, సంధ్యారాణి, గౌతమి, స్వామి గౌడ్, ఇంద్ర ం, మహేష్ మీరు,భరత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా స్వరాభిషేకం స్వరోత్సవం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్వరాభిషేకం ఆర్గనైజర్ ఫౌండర్ అడ్మిన్ శ్రావ్య శృతి ఆధ్వర్యంలో ఆదివారం స్వరాభిషేకం స్వరోత్సవం, అలాగే కరఒకే సింగింగ్ మీట్ 2025 కార్యక్రమం కూకట్పల్లిలోని ప్రేకాస స్టూడియోలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రేకాస స్టూడియో అధినేతలు ప్రేమ్, సబిత మట్ల ల సహకారం అందించారు. స్వరాభిషేకం స్వరోత్సవం కార్యక్రమంలో గాయకులు పలువురు తన గాన, గంధర్వ, కంఠంతో శ్రోతలను ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ ఆధ్వర్యంలో స్వరాభిషేకం స్వరోత్సవం కరవోకే సింగింగ్ మీట్ 2025 కార్యక్రమాన్ని స్వరాభిషేకం ఆర్గనైజర్ ఫౌండర్, అడ్మిన్ శ్రావ్య శృతి అద్భుతంగా నిర్వహించారని కొనియాడారు. కరవోకే సింగింగ్ మీట్ 2025 కార్యక్రమంలో సీనియర్ గాయకుల నుంచి అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని మధురమైన గానాలను ఆలపించి మానసికోత్సవాన్ని, ఉల్లాసాన్ని కలిగించారని కొనియాడారు. అనంతరం స్వరోత్సవం కార్యక్రమం 2025 పర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ గా ఎంపికైన ప్రముఖ సింగర్ ఎన్నారై దివ్య కు ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా శ్రావ్య శృతి మరియు పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ ఎన్నారై దివ్య, సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లు, గాయకులను టీం స్వరాభిషేకం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉష, వి ఎస్ టి జనరల్ మేనేజర్ వెంకటేశ్వర రావు సంతోష్, అవుగన నాగభూషణ్, జన విగ్నేష్, శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ ఆఫీసర్ రామకృష్ణ, యాక్టర్, సింగర్ ఆనంది, వినయ్, కార్తికేయ, నరహరి తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలికల కబడ్డీ ఎంపిక పోటీలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మొదటి కాసాని కృష్ణ ముదిరాజ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అంతర్ మండలాల జూనియర్ స్థాయి బాల, బాలికల కబడ్డీ ఎంపిక పోటీలు, కబడ్డీ ఛాంపియన్షిప్ ఆదివారం కాసాని కబడ్డీ అకాడమీ, బాచుపల్లి నందు ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లాకు చెందిన అన్ని మండల జట్లూ ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నాయి. పోటాపోటీగా జరిగిన పోటీలలో బాచుపల్లి అమ్మాయి జట్టు మొదటిస్థానం గెలుపొందగా, కుత్బుల్లాపూర్ రన్నరప్ గా నిలిచింది. ఈ కార్యక్రమానికి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కోచ్ ఎన్. సుధాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తిరుమల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎన్. జహాంగీర్ ముదిరాజ్, ట్రెజరర్ జి.వి. సుబ్రహ్మణ్యం, కాసాని కబడ్డీ అకాడమీ మేనేజర్ సయ్యద్ షకీల్ అలీ, వారణాసి రాము, జిల్లా, మండల కబడ్డీ అసోసియేషన్స్ కు చెందిన పలువురు ప్రతినిధులు, కోచ్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లా ఎంపికలో విజేతలైన క్రీడాకారులు రాబోయే డిసెంబర్ 5 నుంచి 7 వరకు మహబూబ్ నగర్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ ఈ. చంద్రహాస్ తెలియజేశారు.




## భారత ఉప రాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్‌కు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర గవర్నర్



**మొదటి పేజి తరువాయి :** రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డు వేం నరేందర్‌రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు,హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి,నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, పోలీసులు ఉన్నతాధికారులు తదితరులు ఉన్నారు. అనంతరం భారత ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ప్రత్యేకంగా పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు.

## బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 130 సుభాష్ నగర్ డివిజన్ కు సూరారంకు చెందిన బోగిని రవి, సబేరా భానులు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి బాధితులకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బోగిని రవి రూ.1,50,000, సబేరా భాను రూ.75,000 మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆదివారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు బాధితులకు ఎల్వోసీ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో ఆరోగ్య రక్ష ఎల్వోసీ అని, అత్యవసర సమయంలో ఆసుపత్రి వైద్యానికి అర్హులైన ప్రతీ ఒక్కరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు బలరామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివాజీ, ఇస్మాయిల్, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, శివా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంకితం



పెద్దూరి వెంకట దాసు రచించిన కథానికల సంపుటి – ప్రేమ చిగురించిన శుభ వేళ పుస్తకాన్ని డా. కే వీ రమణా చారి – పుష్ప లత దంపతులకు అంకితమిచ్చారు. ఈ వేడుక కేవీ ఇంటివద్ద కార్యాలయం లో జరిగింది.:
**ముషీరాబాద్, మేజర్ న్యూస్**

# ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్రీయ పత్రికార్ మహాసంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాసంఘం కేంద్ర అధ్యక్షులు డా. పవిత్ర మోహన్ సమంత్ రాయ్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈ సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మాట్లాడిన డా. సమంత్ రాయ్ గారు జర్నలిజాన్ని ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయుల సంక్షేమం, భద్రత, ఆరోగ్య సేవలు, వైద్య సహాయం వంటి అంశాలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యతగా చూడాలని ఆయన కోరారు. జర్నలిస్టులు సమాజానికి ఎంతో ముఖ్యమైన సేవలు అందిస్తున్నారని, వారికి పూర్తి స్థాయి అండదండలు ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్ బి. శ్రీకాంత్ లాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరలో వర్మ, రాజేష్, నరేష్, ఆరోడి, అన్వర్, నరేష్, జగదీశ్, పురుషోత్తం, శ్రీనివాస్, ఎస్కే అంజాద్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో ప్రముఖుల ఆశీర్వాదం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కేంద్ర రక్షణ శాఖ లో సైంటిస్టుగా పనిచేసిన కీర్తిశేషులు మిడిదొడ్డి ప్రేమ్ నారాయణ ముదిరాజ్, సుజాత దంపతుల ఏకైక పుత్రిక సుప్రియ , సేతుల వివాహ మహోత్సవం బోయిన్పల్లి లోని గాయత్రి గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హైకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్ రావు, తెలంగాణ మేధావుల ఫోరమ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బి. వెంకటేష్, శ్రీమతి పి. శాంతాబాయి, పి .వెంకట దుర్గా ప్రసాద్ రావు, ప్రముఖ సంఘ సేవకులు పటేల్ సదానంద యాదవ్, సేనాపతి చంద్రశేఖర్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగ ఉజ్వల్ చందర్, పివి శ్రీనివాస్, పి వెంకట గాంధీ, బాబు బాబాయ్, పి.వి సురేంద్ర, డాక్టర్ సంతోష్ రెడ్డి, డాక్టర్ ప్రత్యూష, నాగరాజు, ప్రముఖ న్యాయవాది మాసుల ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొని నూతన వధూవరుల వివాహ మహోత్సవంలో పూలమాలతో సత్కరించి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు



# గీత కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గీత కార్మికుల కుటుంబాలకు చెల్లించాల్సిన రూ. 13 కోట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలని, వృత్తి పెన్షన్ రూ.5వేలకు పెంచాలనే డిమాండ్ తో ఈ నెల 22న హైదరాబాద్, బషీర్ బాగ్, ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర సదస్సును నిర్వహించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ తెలిపారు. ‘ గీత పని వారల సంఘం రాష్ట్ర సదస్సు’ కు సంబంధించిన గోడ పత్రికను, కరపత్రాన్ని హైదరాబాద్, హిమాయత్ నగర్, బహదూర్ గౌర్ హాల్ లో ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ గీత పని వారల సంఘం రాష్ట్ర సదస్సు’కు ముఖ్య అతిథిగా రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, గౌరవ అతిథులుగా మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంఎల్ఎ పల్లా వెంకట్ రెడ్డి, వక్తలుగా ఎస్.టి.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి. సుధాకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వృత్తి సంఘాల ప్రధాన కార్యదర్శి టి.వెంకట్రాములు, గౌడ ఐక్య సాధన కమిటీ అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ హాజరుకానున్నట్టు వివరించారు. రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.జి.సాయిలు గౌడ్, రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బి.నాగభూషణం, రాష్ట్ర కార్యదర్శి మారగోని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ - ప్రత్యేక రికార్డ్ ప్రయత్నం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు మాస్టర్ విఠల్ ఆధ్వర్యంలో లింకా బుక్ ఆఫ్ రికార్డ్లో స్థానం సంపాదించేందుకు ప్రత్యేక రికార్డ్ ప్రయత్నం జరగనుంది. ఈ కార్యక్రమం సరోర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రాబోయే నవంబర్ 23 (ఆదివారం)న నిర్వహించబడుతుంది. ఈ రికార్డ్ ప్రయత్నంలో పాల్గొనబోయే మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు “మవాషిగెరి ఆన్ ది స్పాట్ (స్టాండింగ్ పొజిషన్)” కిక్ టెక్నిక్‌లో అత్యధిక గణాంకాలు సాధించే లక్ష్యంతో పోటీపడనున్నారు. ఈ కార్యక్రమానికి %జీ=% ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ స్థాపకుడు జయంత్ రెడ్డి మాస్టర్ ప్రత్యేకంగా మద్దతు అందిస్తున్నారు .. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతిభ కనబరిచే యువ ప్రతిభావంతులను ప్రోత్సహించడంలో ఈ రికార్డ్ ప్రయత్నం ప్రధాన పాత్ర పోషించనుంది. ఆదివారం నగరంలోని మార్షల్ ఆర్ట్స్ ప్రేమికులు, తల్లిదండ్రులు, శిక్షకులు పాల్గొని ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గజేంద్ర కుమార్,అబ్దుల్ కలీల్, రాము, శ్రీధర్,కామేశ్వర్ రావు,సురేందర్,కిషోర్, విజయ్ కుమార్, ఖలీం,ఖలీల్,మనోహర్,జలీల్, విక్కీ తదితరులు పాల్గొన్నారు

## డిసెంబర్ 6న ‘తెలంగాణ కనెక్ట్స్ 2025’ సమ్మిట్



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : అట్లాంటాలో డిసెంబర్ 6న ‘తెలంగాణ కనెక్ట్స్ 2025’ సమ్మిట్ %–% గౌరవ అతిథిగా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌అమెరికా అట్లాంటాలో డిసెంబర్ 6న తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (టీఈసీసీఐ) ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక ‘తెలంగాణ కనెక్ట్స్ 2025 %–% బిజినెస్ సమ్మిట్’ జరగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌ను గౌరవ అతిథిగా ఆహ్వానించారు. ప్రపంచ పెట్టుబడిదారులు, ఎన్‌ఆర్‌ఐలు, వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ సమ్మిట్ ప్రధాన లక్ష్యం. తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం అవలంబిస్తున్న అనుకూల విధానాలు, పరిశ్రమ, మౌలిక వసతుల రంగాల్లోని అవకాశాలను ఈ వేదికపై వివరించనున్నారు. సమ్మిట్‌కు భారత కాన్సుల్ జనరల్ రమేశ్ బాబు లక్ష్మణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో జరగనున్న ఈ కార్యక్రమం తెలంగాణను గ్లోబల్ పెట్టుబడిదారులకు పరిచయం చేసే వ్యూహాత్మక వేదికగా నిలుస్తోంది.

# ప్రేక్షకులను అలరించిన నాట్యతోరణం

### ఐదురకాల నృత్యరీతులు.. కరతాళ ధ్వనులతో నిండిపోయిన శిల్పకళావేదిక



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఐదు రకాల నృత్య రీతులతో పాటు జుగల్‌బందీని కూడా కలగలిపి ప్రదర్శించిన నాట్యాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత ఐదు సంవత్సరాలుగా అమృత కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నృత్యపండుగ.. హైటెక్ సిటీలోని శిల్పకళావేదికలో ఆదివారం నగరవాసులను అలరించింది. రెండున్నర గంటల పాటు భరతనాట్యం,కూచిపూడి,కథక్, మోహినీ అట్టం,ఒడిస్సీ, జుగల్‌బందీ రీతులను పలువురు నర్తకులు, నర్తకీమణులు ప్రదర్శించారు. 40 మందికి పైగా నాట్యకారులంతా అత్యంత హృద్యమైన రీతుల్లో నాట్యభంగిమలు చూపించడంతో శిల్పకళావేదిక మొత్తం కరతాళధ్వనులతో నిండిపోయింది. ఈ సందర్భంగా అమృత కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రాజేష్ పగడాల మాట్లాడుతూ, “అశేష ప్రేక్షకాదరణ వల్లే మేం నాట్యతోరణం కార్యక్రమాన్ని ఇన్నేళ్లుగా హైదరాబాద్ లో నిర్వహించ గలుగుతున్నాం. ఇది మాకు మరో మైలు రాయి. ఇన్నాళ్ల పాటు చేసిన ప్రయత్నాలు, ఎన్నో రాత్రులు చేసిన కృషి, రిహార్సల్స్, ప్రణాళిక.. మీ అందరికీ కృతజ్ఞతతో, రెట్టించిన ఉత్సాహంతో ప్రేక్షక మహాశయులందరినీ మా ఐదో వార్షిక కార్యక్రమం నాట్యతోరణానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాం. ఈ రోజు మేం చూపిస్తున్నది కేవలం నాట్యాలు మాత్రమే కాదు.. ఐదేళ్ల నిబద్ధత, ఎదుగుదల, సమిష్టి విజయాలు. మేం తొలిసారి నాట్యతోరణాన్ని రూపొందించినప్పుడు మా లక్ష్యం మీద మాకు చాలా స్పష్టత ఉంది. ఒక ఆలోచనతో కూడిన ప్రయోజనాన్ని.. అత్యంత ప్రభావం చూపగల ఒక సంస్థగా మారిస్తే అదే అమృత కల్చరల్ ట్రస్ట్ అయ్యింది” అన్నారు. అమృత కల్చరల్ ట్రస్ట్ ట్రస్టీ భార్గవి పగడాల మాట్లాడుతూ, “ఈ ఐదేళ్లలో మేం 700 మందికి పైగా యువ నృత్యకారులు, ఏడు రకాల నృత్యరీతులకు అవకాశం కల్పించాం. ప్రతియేటా 50కి పైగా నృత్య పాఠశాలలు, 25 మందికి పైగా విశిష్ట గురువులు మా వేదికను, మా లక్ష్యాన్ని నమ్ముతున్నారు. ఈ కొత్త అధ్యాయంలోకి అడుగుపెడుతున్న అమృత కల్చరల్ ట్రస్టు.. తన లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించి, ఎంతో ఉత్సాహంగా ముందడుగు వేస్తోంది. రాబోయే ఐదేళ్లలో మరిన్ని నగరాల్లో, మరిన్ని పాఠశాలల్లో, మరింత మంది యువ కళాకారులకు అవకాశం కల్పించాలన్నది మా లక్ష్యం. సంప్రదాయ నృత్యకళపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక వేదిక కల్పిస్తాం. ఇప్పుడు గురువుల చేతుల్లో రూపొందిన కొత్తతరం కళాకారులు, ఇన్ని వందల మంది ప్రేక్షకుల ఆదరణ, తమ ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్న యువ కళాకారులు, తమ పిల్లల ఎదుగుదలను చూసి ఆనందబాష్పాలు రాలుస్తున్న తల్లిదండ్రులు, నాట్యతోరణానికి అపార మద్దతు ఇస్తున్న ఇంతమంది పెద్దలు అందరూ మాతో ఉన్నారు. మీ ఆదరాభిమానాలు సదా మాతో ఉండాలని ఆశిస్తున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఎంఓ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చంద్రశేఖర్, అదనపు డీజీపీ అనిల్ కుమార్ ,ఆచార్య కళాకృష్ణ, సంగీత నాటక అకాడమీ అవార్డు విజేత దీపికారెడ్డి, మైహోం గ్రూప్ వైస్ ఛైర్మన్ జూపల్లి జగపతిరావు, సాయి సిల్క్స్ కళామందిర్ వ్యవస్థాపకుడు, ఎండీ చలవాది ప్రసాద్, ఫీనిక్స్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ చుక్కపల్లి సురేష్, కేఫ్ నీలోఫర్ ఛైర్మన్ అనుముల బాబూరావు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ ఉషారామన్, పీఆర్ డిజైన్ హౌస్ సీఎండీ పార్వతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT:: L.B NAGAR**
**O.S.No. 682 OF 2025**

**Between:**
Hemalatha Kalekar @ K. Hemalatha Rani @ Hemalatha Bai,
**....Plaintiff**
**AND**
The Tahasildar/The Mandal Revenue Officer, Hayathnagar Mandal, Ranga Reddy District& Others
**... Defendants**

**To,**
**All concerned (Defendant No.2)**
**NOTICE**

Whereas the above named plaintiff have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Late Smt. P.Saraswathi Bai who died on 17.03.2001 in respect of the suit schedule ‘A’ property i.e. All that piece and parcel of the Open Plot No. 25, in Survey No. 101, admeasuring 283.00 Sq. Yards, Situated at Bagh Hayathnagar Village, Hayathnagar Mandal, Ranga Reddy District and is bounded by:North:Plot No. 26 South : Plot No. 24 East: Neighbours Road West: 20’ Wide Road, ’B’ suit schedule property i.e All that piece and parcel of the Open Plot No. 88/W/P, in Survey No. 101, admeasuring 195.00 Sq. Yards, Situated at Bagh Hayathnagar Village, Hayathnagar Mandal, Ranga Reddy District and is bounded by:North : Plot No. 89, South : 20’ Wide Road, East: Plot No. 88/ East Part West: 30’ Wide Road and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may appear before this Hon’ble court on 25-11-2025 at 10.30 AM, either in person or through an advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

**// BY ORDER OF THE COURT//**
M/s. **C. RAJESHWAR REDDY,**
Advocate
Office at Flat No. 301, Vijay Sudha Enclave, Chitra Layout, L.B. Nagar.
**Mobile No. 98488 90989**

**IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-XI ADDITIONAL-JUDICAL MAGISTRATE OF FIRST CLASS : R.R DISTRICT: AT: RAJENDRANAGAR**
**O.S.No. 640 of 2025**

**Between:**
Geeta Shrikanth Nadkarni and others
**...Plaintiffs**
**And**
The Tahsildar, Shamshabad Mandal, R.R. District and others
**...Defendants**

**To:**
**All Concerned**

Please take notice that, the above suit filed by the Plaintiffs seeking relief for Declaration to Declare the Plaintiffs are the legal heirs of Late Shrikant Madhukar Nadkarni in respect of his Estate/ Property/suit schedule A & B propertiesi.e. (i). Farm land bearing No.84A in Sy No’s. 357/A, 357/E, 357/EE, 357/U, 357/R, admeasuring 625 Sq. Yards (or) 522.5 Sq. Mtrs., situated at Beauty World Phase- VI, Narkhoda Village, Shamshabad Mandal, R.R. District, which is boundedby **North:** Farm Land No. 83, **South:** 40’-0" Wide Road, **East:** Farm Land No. 84 and **West:** 40’-0" Wide Road (ii). Plot No.685 admeasuring 266.66 Sq. Yards (or) 222.92 Sq. Mtrs., forming part of Sy.No.71, situated at Malkapur Village, Choutuppal mandal, erstwhile Nalgonda District. now Yadadri-Bhoingiri District, which is bounded by **North:** 33’-0"Wide Road, **South:** Plot No.678, **East:** Plot No. 686, **West:** Plot No.684 and the above matter is posted to 30-12-2025 for appearance of the person/s who is/are concerned with the Plaintiffs (or) Late. Shrikant Madhukar Nadkarni (or) above mentioned two properties, and are directed to appear by personal or through his/her/their advocate/s on 30-12-2025 at 10.30 A.M. in the above suit before the HON’BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-XI ADDITIONAL JUDICAL MAGISTRATE OF FIRST CLASS : R.R DISTRICT: AT: RAJENDRA NAGAR, otherwise the matter will be decide on merits.

**(By the Order of the Court)**
**Sri K. Naga Prasad,**
Advocates and Associates
O/o. Plot No. 7 N/P, Road No.2,
Sowbhagyapuram Colony,
Kothapet, Hyderabad.

# వేడుకగా కమ్మ సేవా సంఘం కార్తీక వన భోజన మహోత్సవం

● ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, పిల్లలు ● కమ్మ జాతి ఔన్నత్యాన్ని, గొప్ప తనాన్ని ఉద్ఘాటించిన వక్తలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః దిల్‌సుఖ్‌నగర్ కమ్మ సేవా సంఘం కార్తీక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమం ఎల్బీనగర్ ఎగ్జిబిషన్ మైదానంలో ఆదివారం వైభవంగా జరిగింది. ఈ వన మహోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా ఎఐసిసి కార్యదర్శి కె.జి.ఎఫ్ వ్యవస్థాపకులు జెట్టి కుసుమకుమార్, కిమ్స్ ఆసుపత్రి చైర్మన్ బొల్లినేని కృష్ణయ్యలు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూలలు వేసి ఘన నివాళులు అర్పించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విశేషంగా హాజరైన సంఘం సభ్యులు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కె. నాగేంద్రరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.వి. కృష్ణ ప్రసాద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రధ్వీ చౌదరి, వై. వెంకటగాంధీ, నవీన్‌చౌదరి, జి. నాగయ్య, మహిళా అధ్యక్షురాలు జి.మంజుల, లక్ష్మి దుర్గ, శ్రీ లక్ష్మి, స్వాతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిని తెలియజేయాలి

## సంచలనా స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో బాలోత్సవ్ వేడుకలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 16 : భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు చిన్నతనం నుంచే తెలియజేయాలని బిజెపి డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్ అన్నారు. సంచలనా స్కూల్ ఆఫ్ డాన్స్, సంస్కార భారతి సంచలన నృత్య పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో బలోత్సవ్ పేరిట జాతీయ సంగీత, నృత్య ఉత్సవాలు కళ్యాణ్ ఆంఫీ థియేటర్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామ్ ప్రదీప్, సూర్య ది గ్లోబల్ స్కూల్అడ్మిన్ హెడ్ విరాట్ మాదడి, శ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకురాలు శివపార్వతి చిల్లా, సంచలనా స్కూల్ ఆఫ్ డ్యాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత విదేశీ సంస్కృతిని విడనాడి భారతీయ సాంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలన్నారు. సభకు ముందు నాదముద్ర స్కూల్ ఆఫ్ డ్యాన్స్ అధ్యక్షురాలు, నాట్య గురువు చైతన్య కుసుమ ప్రియ శిష్యులు ప్రదర్శించిన భరతనాట్య నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్కార భారతి ముఖ్య సలహాదారుడు డా.సంగిశెట్టి సత్యనారాయణ, వెంపటి శ్రీవల్లి శర్మ ప్రముఖ కళాకారుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి హన్మంతరావు సహాకారంతోనే అభివృద్ధి : పోతుల వినోద్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహాకారంతో మౌలాలిలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ స్పష్టం చేశారు. ఆదివారం మౌలాలి డివిజన్ హనుమాన్ నగర్‌లో పర్యటించి వివిధ అభి వృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భం గా వినోద్ యాదవ్ మాట్లాడుతూ ఇన్ని రోజులుగా హనుమాన్ నగర్ లో ఉన్న సమస్యలను ఎవరూ పట్టిం చుకోలేదన్నారు. దీంతో తాము స్థానికులను తీసుకుని వెళ్లి మైనంపల్లి హన్మంతరావును కలిసి తమ ప్రాంతంలోని సమస్యలను వివ రించామని చెప్పారు. దీనికి ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లా డి రూ 98 లక్షల బడ్జెట్‌ను శాంక్షన్ చేయించా రని, దీంతో జూలై 30న అభివృద్ధి పనులు ప్రారంభమైనాయని ఆయన తెలిపారు. ఇక్కడ ఈ పనులు ప్రారంభమైనప్పటికి, వర్షాల కారణం గా కొంత జాప్యం ఏర్పడి, తిరిగి 20 రోజుల క్రితం ప్రారంభమైనాయని ఆయన చెప్పారు. అర్ధాంతరంగా నిలిచిన ఈ పనులు తిరిగి ప్రారంభం కావడానికి తనతో పాటుగా కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్, అధి కారులను కలిసి మాట్లాడటం



జరిగిందన్నా రు. స్మశాన వాటిక శుభ్రపరిచడం, కొలతలు వేయించడం, బాక్స్ డ్రైనేజ్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేయించడం తదితర చర్యలు తీసుకున్నారని తెలిపారు. కానీ ఇన్ని రోజు లుగా ఏ పని చేయించని కార్పొరేటర్ సునీత యాదవ్, ఇప్పుడు అకస్మాత్తుగా వచ్చి కొబ్బరికాయలు కొట్టి "మేమే చేయించాం" అని చెప్పుకోవడం శోచనీయమన్నారు. పక్కవారు చేసిన కష్టాన్ని తాము చేసినట్టు ప్రచారం చేసుకోవడం తగదన్నారు.

# సత్యాన్ని నిలబెట్టడమే అసలైన జర్నలిజం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సత్యానికి దగ్గరగా, సంచలనాలకు దూరంగా మీడియా ఉండాలని.. సత్యాన్ని నిలబెట్టడమే అసలైన జర్నలిజంగా మాజీ ఉపరాష్ట్రపతి ఎం .వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో సీనియర్ జర్నలిస్ట్ జి కృష్ణ రచించిన అప్పుడు – ఇప్పుడు , టి ఉడయవర్లు రచించిన అనుభవాలు – జ్ఞాపకాలు అను రెండు పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఆవిష్కరించిన రెండు పుస్తకాలు సామాన్యమైనవి కావని, నీటి తరానికి మార్గదర్శకాలుగా ఉంటాయని అభివర్ణించారు. జి కృష్ణ వ్యాసాలను పుస్తక రూపంలో తేవడం గొప్ప విషయంగా తెలిపారు. వీటిని నేటి తరానికి అందించడం మంచిదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వీటిని చదవాలని విజ్ఞప్తి చేశారు. సత్యాన్ని నిలబెట్టడమే అసలైన జర్నలిజంగా పేర్కొన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులను , సంపాదకులను ఈ సందర్భంగా ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దాసు కేశవరావు వ్యవహరించారు. సీనియర్ జర్నలిస్టులు రామచంద్ర మూర్తి , జేవీ లక్ష్మణరావు, రాజా సుక, వెంకటనారాయణ, ఎడిటర్ వై వెంకటేశ్వరరావు, విజయ రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బంజారాల త్యాగాలను ప్రపంచానికి తెలుపుతాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బంజారాల త్యాగాలను ప్రపంచానికి చాటేందుకు ఈనెల 19, 20 తేదీల్లో బంజారా భారత్ ప్రతినిధుల బృందం ఢిల్లీ వెళ్ళనున్నట్లు మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బంజారా భారత్ నేతలు రవి రాథోడ్, అశోక్ రాథోడ్, బాలు నాయక్, బోనా నాయక్ ,నాగమణి నాయక్ లతో కలిసి ఆయన మాట్లాడారు. ఢిల్లీలో 19న బంజారా ఉత్సవాలు, 20న జంతర్ మంతర్ వద్ద బంజారా నగర మోగిస్తామని అన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బంజారాలకు చేసిన కృషికి గుర్తింపుగా ఆమె విగ్రహానికి పూలమాల అంకరణ, తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామని అన్నారు. రూ.700 కోట్లతో బంజారా మ్యూజియం ఏర్పాటు చేసిన ప్రధాని మోడీని కలిసి అభినందనలు తెలపన్నున్నట్లు చెప్పారు. దేశంలోని వెయ్యి ప్రాంతాల్లో ఉన్న బంజారా ఆస్తులను కాపాడి, వాటి ఆదాయాన్ని తమ అభివృద్ధికి ఉపయోగించాలని తెలిపారు. బంజారా కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు తమ భాషను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చే విధంగా పార్లమెంటులో ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బంజారా మహిళలతో కలిసి సమావేశంలో ఆయన నగర మోగించారు.

## గెలిపించిన బీహార్ ప్రజలకు కృతజ్ఞతలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఇటీవల బిహార్ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో రామ్ ఘుడ్ నియోజకవర్గం నుంచి సతీష్ కుమార్ సింగ్ యాదవ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్ బిహార్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో ఆయన మాట్లాడుతూ, బీహార్ లో మాజీ ముఖ్యమంత్రి సందేశం బహుజన విజయానికి నాంది పలికిందన్నారు. బిహార్ లో జరిగిన మార్పు తెలంగాణ రాష్ట్రంలో పునరావృత్తం అవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వాల నిరంకుశ పాలనను అంతమొందించి, బీఎస్పీ తెలంగాణలో పూర్తి మెజారిటీతో అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మాయావతి చూపిన మార్గంలోనే బిఎస్పీ శ్రేణులంతా సర్వజన సుఖాయ్ లక్ష్యం కోసం నిస్వార్ధంగా పనిచేసి రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని సాధిస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను త్వరలో ప్రజల దృష్టికి తీసుకువెళ్ళందుకు చైతన్యయాత్రను నిర్వహిస్తున్నామన్నారు.

## ఐడియా క్లినిక్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రపంచ మధుమేహ దినోత్సవం – 2025 ను పురస్కరించుకొని ఐడియా క్లినిక్ వారు అవగాహన నిమిత్తం 5 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం మాదాపూర్ , దుర్గం చెరువు పార్క్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కంటి స్క్రీనింగ్ టెస్టులు సైతం నిర్వహించినట్లు ఐడియా క్లినిక్ మేనేజర్ రామాంజనేయులు తెలిపారు. డాక్టర్ రాకేష్ కుమార్ సహాయ ,డాక్టర్ కే సుధీర్ రెడ్డి లు జండా ఊపి ఈ రన్ ను ప్రారంభించారు. ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ పద్మజా కుమారి రాణి మధుమేహ రోగులకు కంటి పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ కలవలపల్లి రచించిన 52 సూత్రాలు ఆఫ్ డయాబెటిస్ పుస్తకాన్ని విడుదల చేశారు. గౌతమ్ కుడుకాల, ఈవెంట్ ఆర్గనైజర్ రాఘవరెడ్డి, క్లినికల్ అడ్మినిస్ట్రేటివ్ టీం ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డాక్టర్ ఉపమాచక్రవధనుల, డాక్టర్ రామకృష్ణ జానపాటి, డాక్టర్ బావని కలపల వల్లి , డాక్టర్ శిరీష రెడ్డి, డాక్టర్ నందిని రెడ్డి, ఇతర వైద్యులు, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి మండల పూజా మహోత్సవంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్‌లోని శ్రీనగర్ కాలని లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన మండల పూజా మహోత్సవంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గోశాలలో గోవులను పూజించారు. తరువాత దేవాలయంలో నిర్వహించిన స్వామివారి బిక్ష అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ, అయ్యప్ప మాల ధరించిన స్వాములు, భక్తులను ఆత్మీయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని, దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలపై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ శ్రీనివాస్ శర్మ, గురుస్వామి శ్రీను, దేవాలయ చైర్మన్ చీపిరి అర్జున్ యాదవ్, కమిటీ సభ్యుడు దినేష్, దేవాలయ కమిటీ సభ్యులు, శ్రీనగర్ కాలనీవాసులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు





# నీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీ లలో నెలకున్న వాడుక నీటి సమస్య పరి ష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్న ట్లు కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యా దవ్ తెలిపారు. ఆదివారం ఆమె, మౌలాలి డివిజన్ పరిధిలోని ద్వారకమయి కాలనీ ఫేస్ టు లో పవర్ బోరు పనులను ప్రారంభిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ మంజూరు చేసిన నిధులతో కాలనీలో ఈ పవర్ బోరు నిర్మాణ పనులు ప్రారంభమైనా యని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మల్కాజిగిరి నియోకవర్గం అభి వృద్ధికి ఎంపీ ఈటల రాజేందర్ సహాకారం ఎంతో ఉందన్నారు. ప్రధానంగా మల్కాజిగిరి నియోజకవర్గంలో దశాబ్దాల కాలంగా అపరి ష్కృతంగా ఉన్న వాజపేయినగర్ ఆర్ యుబీ , రామకృష్ణాపురం, గౌతంనగర్ లలో ఆర్ యుబీ, ఆర్ ఓబీ నిర్మాణ పనులు ప్రారంభమ వుతున్నాయంటే ఈ ఘనత ఎంపీ ఈటల రాజేందర్ కే దక్కుతుందని ఆమె కొనియాడా రు. గత పదేళ్ల కాలంలో అసలు మల్కాజిగిరి లో ఎంపీ అనే వారు ఉన్నరనే విషయం కూడా ఇక్కడి ప్రజలకు తెలియని పరిస్థితిలో ఉండేదని, కానీ బీజేపీ నుంచి ఎంపీగా ఈట ల రాజేందర్ గెలిచిన తర్వాత మల్కాజిగిరి లో ప్రతి సమస్యను అది చిన్నదైనా, పెద్దదైనా దానిని తీర్చే వరకు ఆయన ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఎంపీ ఈటల, అనునిత్యం ప్రజల వెంటే ఉంటారని, అటువంటి నాయకుడు మల్కాజిగిరికి లభించడం ఇక్కడి ప్రజల అదృష్టమని, మౌలాలి అభివృద్ధికి సహకరిస్తు న్నందుకు ఎంపీకి, కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కుమార స్వామి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు పుస్తకాలు పంపిణీ

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఇరుకు ఇళ్ళల్లో ఇబ్బందులు పడుతున్నా.. నిరుద్యోగులకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో స్టడీ రూమ్ ఎర్పాటు చేసి పోటి పరిక్షలకు కావాల్సిన విలువైన స్టడీ మెటీరియల్ అందించినారు

ఆదివారం ఉదయం 11 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ లో ఎర్పాటు చేసిన "నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల్ని పోటీ పరీక్షల విద్యార్థులతో చర్చించి వారికి కావలసిన సహాయం దాతల సహకారంతో ముందుకు వచ్చింది ఈ సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్ వినయకుమార్ మాట్లాడుతూ.. దేశంలో నిరుద్యోగ యువత గురించి బిగ్గరగా గొంతెత్తి చెప్పడమే.... ఎవ్వరైనా ఎక్కడైనా చేయగల అత్యంత విప్లవాత్మకమైన పని ఇదే అని అన్నారు

'ఓపిక ఉన్నంతవరకు కాదు, ఊపిరి ఉన్నంతవరకు పోరాడడమే పరిష్కారమని' అన్నారు.అంతేకాదు జ్ఞానానికి మించిన సంపద లేదన్నారు సహాయం అంటే? ధనవంతుడు ఒక్కడే చేసేది కాదు సహాయం చేయడానికి ఉండవలసినది డబ్బు కాదు మంచి మనసు సహాయం అంటే మనకు తోచినప్పుడు కాదు ఎదుటి వారికి అవసరమైనప్పుడు సహాయం చేయడం అనేది గొప్ప విషయమని అన్నారు ఇప్పుడు నిరుద్యోగులకు ఒక భరోసా కావాలి మంచి జ్ఞానం కావాలి జ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు కావాలి ఆ పుస్తకాలు దాతల సహాయం తో మీకు కావలసిన విలువైన పుస్తకాలు అందజేయడం జరిగింది కష్టపడి చదివి మంచి ఫలితాలు రాబట్టాలని మంచి ఉద్యోగాలు పొందాలని ఈ సందర్భంగా పోటీ పరీక్షల విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా



సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేడుకల పేరిట డబ్బు వృధా చేయకుండా గుడుల కోసం డబ్బులు వెచ్చించకుండా జ్ఞానం కోసం సహాయం చేసే దాతల సహాయంతో నిరుద్యోగులకు భావి భారత పౌరులకు ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం సహాయ సహకారాలు అందిస్తూ వారికి కావలసిన అవసరాలన్నీ తీర్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు మీకు ఈరోజు పుస్తకాలు అందించడం అంటే భవిష్యత్తును భుజానికి ఎత్తుకోవడమే అని అన్నారు ఈ పుస్తకాలు వేలాది మంది నిరుద్యోగులకు ఒక చక్కటి అవకాశం కావాలని అన్నారు మనసును తడిపే అక్షరం మనిషిని నడుపుతోందని అన్నారు ఈ సందర్భంగా స్టడీ రూమ్ ఇంచార్జ్ కవిత మాట్లాడుతూ పుస్తకాలుఅందజేసిన ప్రసాద్ గారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షల విద్యార్థులు నిరుద్యోగులు పాల్గొన్నారు.

# సాయిరాం నగర్ కాలనీ గణేష్ పార్కులో వనమహోత్సవం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ బీకార్తీక మాసం సందర్భంగా సాయిరాం నగర్ కాలనీ గణేష్ పార్క్ లో అంజిరెడ్డి నగర్ కాలనీ వాసులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్తీక వన భోజనాల మహోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి సాయిరాం నగర్ కాలనీ అధ్యక్షులు జి సుధాకర్ రెడ్డి, సెక్రెటరీ ఎన్.చంద్రపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ముకుంద్ రెడ్డి, సురంజన్ రెడ్డి, రఘునాథ్ రావు,రాజ వర్ధన్ రెడ్డి, అంజిరెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, రాజి రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామాక్షి బ్రాహ్మణ సంఘ కార్తీక వన సమారాధన



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిజాంపేట్ కామాక్షి బ్రాహ్మణ సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిజాంపేట రోడ్డులోని శ్రీనివాసనగర్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. తొలుత గణపతి పూజ, పుణ్యాహవాచనం, అభిశేకాలను వేద పండితులు వేదోక్తంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు ఎన్‌వీఎల్ నర్సింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామివక వేత గర్నిపూడి రాధాకృష్ణ మూర్తి, సినీ ప్రముఖులు సుబ్బరాయశర్మ, అలూరు గాయత్రీ, ఇతర ప్రముఖులు వారణాసి రమావివేకానంద, పార్వతి పారుపూడి , డాక్టర్ పోడూరి శ్రీనివాస్రావు, డాక్టర్ మారేపల్లి భువనేశ్వరిలు పాల్గొని ప్రసంగించారు. సనాతన ధర్మాలను, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నదన్నారు. రోజువారీ ఆచార సంప్రదాయాలను పాటిస్తూ భావితరాలకు అందించాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం ఘంటసాల సంగీత సాధానాలయం ఆధ్వర్యంలో వెంకటేశ్వర్‌రావు శిష్య బృందం సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకున్నది. పలు నృత్య ప్రదర్శనలను నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, సుధాకర్‌రావు, మాణిక్యాలరావు, సత్యాజీ, కరుణాకర్, జగన్మోహన్‌రావు, రామారావు, మూర్తి, కులకర్ణి, రాఘవేంద్రరావు, కల్యాణీ, వెంకటరమణి, పార్వతి, జయశ్రీ, శంకర్ శర్మ, మూర్తి, కటకం వెంకట్రామ శర్మ, కాటేపల్లి అన్నపూర్ణ, కటకం విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామాక్షి బ్రాహ్మణ సంఘ కార్తీక వన సమారాధన



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిజాంపేట్ కామాక్షి బ్రాహ్మణ సంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిజాంపేట రోడ్డులోని శ్రీనివాసనగర్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. తొలుత గణపతి పూజ, పుణ్యాహవాచనం, అభిశేకాలను వేద పండితులు వేదోక్తంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు ఎన్‌వీఎల్ నర్సింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామివక వేత గర్నిపూడి రాధాకృష్ణ మూర్తి, సినీ ప్రముఖులు సుబ్బరాయశర్మ, అలూరు గాయత్రీ, ఇతర ప్రముఖులు వారణాసి రమావివేకానంద, పార్వతి పారుపూడి , డాక్టర్ పోడూరి శ్రీనివాస్రావు, డాక్టర్ మారేపల్లి భువనేశ్వరిలు పాల్గొని ప్రసంగించారు. సనాతన ధర్మాలను, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నదన్నారు. రోజువారీ ఆచార సంప్రదాయాలను పాటిస్తూ భావితరాలకు అందించాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం ఘంటసాల సంగీత సాధానాలయం ఆధ్వర్యంలో వెంకటేశ్వర్‌రావు శిష్య బృందం సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకున్నది. పలు నృత్య ప్రదర్శనలను నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, సుధాకర్‌రావు, మాణిక్యాలరావు, సత్యాజీ, కరుణాకర్, జగన్మోహన్‌రావు, రామారావు, మూర్తి, కులకర్ణి, రాఘవేంద్రరావు, కల్యాణీ, వెంకటరమణి, పార్వతి, జయశ్రీ, శంకర్ శర్మ, మూర్తి, కటకం వెంకట్రామ శర్మ, కాటేపల్లి అన్నపూర్ణ, కటకం విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ధర్మకర్త పూల నాగరాజు, దివ్యాంగుల రాష్ట్ర రాజ్యాధికార ఫోరం అధ్యక్షులు రామ్ చందర్ ,దీపక్ ముదిరాజ్‌లు కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

## జీతాలకోసం ఉస్మానియా ఆసుపత్రిలో అడకత్తెరలో పోకచక్కవలే

# నలిగిపోతున్న కాంట్రాక్టు-అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

● ఉద్యోగుల జీతాల చెల్లింపులో దాగుడుమూతలు ఏమాత్రం సరికాదు! ● మూడు నెలలుగా జీతాలు లేక అప్పులతో కాలం గడుపుతున్నామంటున్న ఉద్యోగులు ● సక్రమంగా విధులు నిర్వహిస్తున్న తమకెందుకు జీతాలు ఇవ్వరు? ● తాము ఏం.... పాపం చేశాము .... తమకు ఏందుకు నెలవారిగా జీతాలు చెల్లించరు?



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తెలుగు రాష్ట్రాల్లోనేగాక సరిహద్దుననున్న రాష్ట్రాల్లోసైతం ఎంతో పేరు,ప్రఖ్యాతలు గడించిన ఘనమైన చరిత్రగల ప్రభుత్వ ఆసుపత్రి. ఆలాంటి ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్,ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగులు గత మూడు నెలలుగా జీతాలకు నోచుకోకపోవడంతో ఒక్కసారిగా తమ ఆవేదనను వ్యక్తంచేసేందుకు,తమ విధులను బహిష్కరించి ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయంవద్ద ధర్నాకు దిగవల్సిన దుస్థితి నెలకుంది. గతంలో ఇలాంటి పరిస్థితి ఏప్పుడు తలెత్తలేదు. ఓవైపు ఉద్యోగుల జీతాలకు సంబంధించిన బిల్లులను పెట్టామంటూ ఏజెన్సీల ప్రతినిధులు చెబుతుండగా,మరోవైపు....అధికారులుమాత్రం బిల్లు పెట్టలేదంటున్నారు. ఉద్యోగుల జీతాలకు సంబంధించిన బిల్లు అంటే అంతా అలుసైంది. వీరు చేసిన పాపం ఏమిటంటే.... వీరంతా కేవలం కాంట్రాక్టు,ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అయినందుకే వీరికి ఈ దుస్థితి నెలకుంది. ఉద్యోగుల జీతాలకు సంబంధించిన బిల్లులో ఏవరేవరిది ఏంతమేరకు నిర్లక్ష్యం ఉందో , రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులే నిగ్గు తేల్చాలి. ఉస్మానియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు,ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయంగా చెల్లించవల్సిన నెలసరి జీతాల చెల్లింపు విషయంలో వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులుకూడా తగిన చొరవ తీసుకోవల్సిన అవసరం ఎంతో ఉంది.

**ముచ్చటగా మూడు ఏజెన్సీలు....ఈ ఏజెన్సీల కింద విధులు నిర్వహిస్తున్నది 220 మంది ఉద్యోగులు.....** ఉస్మానియా ఆసుపత్రిలో హెచ్.కంప్యూటర్,సనా ఏజెన్సీ,శ్రీకార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్‌లు పనిచేస్తున్నాయి. ఈ ఏజెన్సీలకింద డి.టి.పి.లు,ల్యాబ్ టెక్నిషియన్లు,ఫార్మసిస్టులు,ఎక్స్ రే -ఎం.ఆర్.ఐ. టెక్నిషియన్లు,ఈ.సి. జి.టెక్ని షియన్లు,రెస్పిరేటర్ టెక్నిషియన్‌నలు,స్టాఫ్ నర్సులు ,టెలిఫోన్ ఆపరేటర్లు,దోభి,మెకానికల్ వర్క్‌షాప్‌లలో సుమారు 220 మంది కాంట్రాక్టు,ఆవుట్ సోర్సింగ్‌కింద ఉద్యోగులు పనిచేస్తున్నారు. గత మూడు నెలలుగా వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు,ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు లభించకపోవడంతో,వారు అప్పులు తెచ్చుకుని తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయినా తమ జీతాలను నెలసరిగా చెల్లించేందుకు ఏజెన్సీలవారు ఏందుకంత తమమీద కక్ష సాధింపు చర్యకు పాల్పడుతున్నారో తమకేమి అర్థం కావడంలేదని, మానవతాధృక్పధం తో ఏజెన్సీలు,వైద్యాధికారులు తగిన జోక్యం చేసుకుని తమ జీతాలకు సంబంధించిన బిల్లులను వెంటనే చెల్లించి ఆదుకోవాలని కాంట్రాక్టు,ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యేకంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్‌కు విన్నవించుకున్నారు.

## నేతాజీ నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 16 : చిరాగ్ అలీ లేన్ లోని నేతాజీ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా ఎస్.దినేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా డి సుధాకర్ లు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం కాలనీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు నేతాజీ నగర్ నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ.. కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన కాలనీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ పూర్వ అధ్యక్షులు కే బాబురావు, సునీల్ రావు, శివకుమార్, వినోద్, సుదర్శన్, శేఖర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14-15 తేదిల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 457 కేసుల నమోదు-ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డేవీస్ జోయల్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర ట్రాఫిక్ పోలీసులు ఈనెల 14,15వ తేదిల్లో జంట నగరాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో వాహనదారులు మద్యం సేవించి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన వారిమీద మొత్తం 457 కేసులను నమోదు చేసినట్లు నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డేవీస్ జోయల్ ఓ ప్రకటనలో తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాల్లో 377 ద్విచక్రవాహనాలు,27 త్రీ వీలర్స్, 53 ఫోర్ వీలర్ వాహనదారులు ఉన్నట్లు,వారిమీద కేసులు నమోదు చేసినట్లు,స్పెషల్ డ్రైవ్ ముఖ్య ఉద్దేశ్యం నగరంలో జీరో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉండేందుకే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జాయింట్ కమీషనర్ పేర్కొన్నారు.

## ఐటిడిసి మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి ఆహ్వానం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 16 : అంతర్జాతీయ సాంప్రదాయ నృత్య మహాసభ (ఐటీడీసీ ) కుటుంబంలో చేరిన అన్ని శాస్త్రీయ, జానపద గురువులకు, టీచర్స్ కు, నర్తకులకూ హృదయపూర్వక స్వాగతం పలుకుతుందని ఐటీడీసీ ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన కళాకారులు ఒకచోట కలుసుకుని భారతీయ నాట్యంపై చర్చించుకునే అద్భుత కార్యక్రమం ఈ మీట్ అండ్ గ్రీట్ లో పలువురు గురువులను టీచర్లు ను కలుసుకుని జనవరి 2నుంచి 4 వరకు జరిగే ఐటీడీసీ వేడుకుల కోసం చర్చకు డాక్టర్ కళా కృష్ణ ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీసీ నేషనల్ కోఆర్డినేటర్ భారతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 17 న తెలుగు విశ్వ విద్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పూర్తి వివరాలకు 8500484484 సంప్రదించగలరని తెలిపారు.

## "వ్యాస చంద్రిక, అవరోధాలే అవకాశాలు" పుస్తకాల ఆవిష్కరణ

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 16 : ప్రముఖ రచయితలు యేచన చంద్రశేఖర్ , రచించిన "వ్యాస చంద్రిక" (శాస్త్ర సాంకేతిక విజ్ఞాన సమాహారం), కోట దామోదర్ రచించిన "అవరోధాలే అవకాశాలు "పుస్తకాల పుస్తకావిష్కరణ సభ తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్ర భారతిలో సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐపీఎస్ వివి లక్ష్మీనారాయణ , రిటైర్డ్ ఐపిఎస్ ఎంకే సింగ్ పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. శాస్త్ర సాంకేతిక రంగంలో ఒక అన్యోన్యమైన మైధిరాయిగా వ్యాస చంద్రిక పుస్తకం నిలబడుతుందన్నారు. చంద్రశేఖర్ కోట దామోదర్ రచించిన 40 వ్యాసాలు సమగ్ర పరిశోధన వ్యాసాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న సాంకేతిక సవలపై లోతైన పరిశీలనలు చేశారని తెలిపారు. కోట దామోదర్ రచించిన అవరోధాలే అవకాశాలు పుస్తకంలో అవరోధాలను ఎలా అవకాశాలుగా మార్చుకున్నారన్న వ్యక్తుల నేపథ్యాన్ని ఎంతో అద్భుతంగా వివరించారని తెలిపారు. అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వివరించారు. ఆర్థికవేత్త ప్రొఫెసర్ రవీందర్ రేనా మాట్లాడుతూ.. చంద్రిక పుస్తకం విద్యార్థులకు పరిశోధకులకు సమగ్ర మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.



కోట దామోదర్ రచించిన అవరోధాలే అవకాశాలు పుస్తకంలో క్రమశిక్షణను ప్రేరణగా తీసుకొని ముందుకు సాగినప్పుడే విజయ శిఖరాలను చేరుకోవచ్చుని పుస్తకంలో తెలియజేశారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బి సదానంద్, తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE
AT: RAJENDRANAGAR
O.S. NO. 556 OF 2025

**Between:**
Padallaparthi Saraswathi and another
**...Plaintiffs**
**And**
MRO
To,
ALL CONCERNED
**...Defendants**

Please take this notice that, the above suit filed by the plaintiffs seeking relief for declaration to declare the plaintiffs are the legal heirs of Late.PadallaparthiDurga Srinivasa Pavan Kumar and the above matter is posted to 20/11/2025 for appearance of the person/s who is/are concerned with the plaintiffs or Late. Padallaparthi Durga Srinivasa Pavan Kumar and are directed to appear by personal or through her/his/their advocate on 20/11/2025 at 10.30 A.M in the above suit before the Hon'ble III junior civil Judge Rajendra nagar otherwise the matter will be decided on merits.

**(By the order of the court)**
**S.K.Law Chambers**
**K.Santhanam Iyengar**
**B.Srinivas Kalyan**
**M.N.S.Varalaxmi**
Plot No.875, Eshwar Saro Nilayam,
Behind Hi jack Drive,
Sainikpuri, Secunderabad- 56

# పుస్తక ప్రదర్శన



సిటీసెంట్రల్ లైబ్రరీలో గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గ్రంథాలయంలో ఉన్న అరుదైన పుస్తకాలతో పుస్తకప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ పలని కదిరవన్, సంస్థ ఛైర్మెన్ కే.ఉపేందర్ రెడ్డి , గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. అందెశ్రీ 'నిప్పుల వాగు 'పుస్తకం లైబ్రరీలో అందుబాటులో ఉందని చెబుతూ అందెశ్రీకి నివాళులు అర్పించారు.-**ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## పద్మశాలీలకు సహాయ సహకారాలుంటాయి

### -ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్




అమీర్ పేట,మేజర్ న్యూస్:పద్మశాలీలకు ఏ అవసరం వచ్చినా తన సహాయ సహకారాలు ఉంటాయని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సనత్ నగర్ డివిజనులోని గ్రీన్ పార్క్ 2లో నిక కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి,క్యావెల్ స్కూల్ గ్రౌండ్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్తీక వన భోజనాల కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.గ్రీన్ పార్క్ 2లో ఉసిరి చెట్టుకు పూజలను చేశారు.అనంతరం వన భోజనాలకు వచ్చిన వారికి భోజనాలను వడ్డించారు.పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీలకు తాను అన్ని విధాల అండగా ఉంటామన్నారు. వారికి ఎటువంటి సహాయం అవసరమైనా తాను ముందుండి చేస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, నాయకులు ఖలీల్, రాజేష్ ముదిరాజ్,ఫాజిల్, వసీం,సీనియర్ సిటిజన్ కౌన్సిల్ సభ్యులు పార్థసారధి, మానిక్ రావ్ పాటిల్,అనంత రెడ్డి, పుష్పలత, పద్మ, పద్మశాలి సంఘం నాయకులు భద్రయ్య,లక్ష్మీనారాయణ, జయరాజ్ తదితరులున్నారు.

## "సిటీ సెంట్రల్ లైబ్రరీ తల్లిలా తన ఒడిలో చేర్చుకుంది"-బచ్చలకూర సురేష్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీ(శ్రీవట్టికోట ఆళ్వారు స్వామి స్మారక నగర కేంద్ర(గ్రంథాలయం) పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు చదువుకునేందుకు గొప్ప అవకాశం! గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఈ లైబ్రరీపై యువత అభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి..

.'సిటీసెంట్రల్ లైబ్రరీ ఓ తల్లిలా తన ఒడిలో చేర్చుకుంది' : బచ్చలకూర సురేష్ (గురుకుల లెక్చరర్‌పోస్టు సాధించిన విజేత) నా పేరు బచ్చలకూర సురేష్. కోదాడ,సూర్యాపేట జిల్లా.2018లో సిటీసెంట్రల్ లైబ్రరీలో అడుగు పెట్టాను. ప్రశాంతంగా ఉండే లైబ్రరీ పరిసరాలు, పచ్చని వాతావరణం నాకు నచ్చింది. జీవితపు పాఠాలు నేర్పే ఓ పాఠశాల లాంటిది. బ్రతుకంటే ఏంటో నేర్పింది నాకు. ఈ లైబ్రరీ విజ్ఞాన భాండాగారం.ఎంతో మంది విద్యార్థులను ఉద్యోగులుగా విద్యావంతులుగా తయారుచేసిన దేవాలయం. ఆకలి,అవమానం అంటుల నుండి నేను ఎదగడానికి కారణంఈ సిటీ సెంట్రల్ లైబ్రరీ. తల్లిలా తన ఒడిలో చేర్చుకుంది. నా లాంటి ఎంతోమంది విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నత స్థానంలో నిలిపిన ఆలయం ఈ గ్రంథాలయం. ఎంతో చరిత్ర ఉన్నటువంటి సిటీసెంట్రల్ లైబ్రరీలో చదవడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఈ రోజు నేను ప్రభుత్వ గురుకుల లెక్చరర్‌గా ఉద్యోగం సాధించడానికి కారణమైన సిటీసెంట్రల్ లైబ్రరీ సిబ్బందికి నా తోటి విద్యార్థులకు మిత్రులందరికి ధన్యవాదాలు .నాలాగే అక్కడ ఉన్న విద్యార్థులు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు రావాలని మనస్పూర్తిగా భగవంతుణ్ణి కోరుకుంటున్నాను.నాకు 2024జూలైలో గురుకుల సివిక్స్ లెక్చరర్‌గా ఉద్యోగం వచ్చింది.ప్రస్తుతం నేను కోదాడ బీసీ గురుకుల కళాశాలలో పనిచేస్తున్నాను.


బచ్చలకూర సురేష్

## ఐటీ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంలో రాష్ట్ర ఐటీ %డ% పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని ఆదివారం మర్యాదపూర్వకంగా నవీన్ యాదవ్ మంత్రి ని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రాంత అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, ప్రజల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. జూబ్లీహిల్స్ అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. నవీన్ యాదవ్ మాట్లాడుతూ..మంత్రి నాయకత్వం రాష్ట్ర ఐటీ రంగాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ.. నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి మంత్రి సూచనల మేరకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## నిరుద్యోగులకు వరం సిటీ సెంట్రల్ లైబ్రరీ: డి.సలీం


సలీం

నా పేరు సలీం. టీజీపీఎస్సీ గ్రూప్2 అభ్యర్థిని. చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో గత ఐదు సంవత్సరాలుగా చదువుతున్నాను. ఈ లైబ్రరీలో చిన్నస్థాయి ఉద్యోగం నుండి అత్యున్నత ఉద్యోగమైన యుపిఎస్సీ స్థాయి ఉద్యోగం వరకు కూడా ఇక్కడ బుక్స్ లభ్యం అవుతాయి. నేను ఈ గ్రంథాలయానికి వెళ్ళాను అంటే ప్రపంచ చరిత్ర అంతా కళ్ళ ముందే కన్పిస్తుంది.ఈ లైబ్రరీలో చరిత్ర ఓ సజీవ సాక్ష్యాలు బుక్స్ ఇక్కడ కన్పిస్తాయి. ఈ ఆధునిక యుగంలో ఈ కంప్యూటర్ యుగంలో అయినా సరే ప్రత్యక్షంగా బుక్స్‌ని లైబ్రరీలో చదివితే ప్రత్యక్ష అవగాహన వస్తుంది. ఈ చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో వివిధ వయసును బట్టి చిన్న పిల్లల సెక్షన్ ,మధ్యవయసుగల సెక్షన్ సీనియర్ సిటిజన్ సెక్షన్ ప్రత్యేకంగా గర్ల్స్ సెక్షన్ వంటి ప్రత్యేకమైన ఏజ్ ఆధారంగా లైబ్రరీలో ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి. ఈ లైబ్రరీలో కథాపుస్తకాలు,రిఫరెన్స్ పుస్తకాలు, మ్యాగ్జైన్‌లు, వార్తాపత్రిక లను అందిస్తాయి. పదజాలం, సాధారణ జ్ఞానాన్ని పెంపొందించడంలో సహాయపడతాయి. అన్ని కుటుంబాలు చాలా పుస్తకాలను కొనుగోలు చేయలేరు కాబట్టి అందరికి సమాన అభ్యాస అవకాశాలను అందిస్తాయి.ఆధునిక గ్రంథాలయాలు మారుతున్న కాలానికి అనుగుణంగా ఇ-పుస్తకాలు , ఇంటర్నెట్ సౌకర్యాలు కలిగి ఉన్నాయి.

## 'నా రచనలకు భూమిక లైబ్రరీనే!!'-మిద్దె సురేష్

నా పేరు మిద్దె సురేష్. కవి వ్యాసకర్తగా, సమీక్షకునిగా గత ఐదు సంవత్సరాలుగా ఎదగడానికి ఈ లైబ్రరీనే ప్రధాన కేంద్రం. నేను పుస్తక పఠనం ద్వారానే సాహిత్యసాగరంలో ముందుకు పోతున్న. సాహిత్యరంగంలో నేను రాణించడానికి ఇక్కడి పుస్తకపఠనమే నాకు మూలం అయింది. ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణంలో లైబ్రరీ ఉంటుంది. కావునా సిటీసెంట్రల్ లైబ్రరీని పాఠకులంతా ఉపయోగించుకోవాలి!


మిద్దెసురేష్

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావుని కలిసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన జూబ్లీహిలల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్.

# వాస్కులర్ - డయాబెటిక్ ఫుట్ కేర్‌పై అవగాహన

### రెనోవా సెంచరీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో...బైక్ ర్యాలీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా,రెనోవా సెంచరీ హాస్పిటల్స్ , హార్లే-డేవిడ్సన్ బంజారా చాప్టర్, తెలంగాణ, సంయుక్త ఆధ్వర్యంలో "కేర్ ఫర్ యువర్ లెగ్స్" పేరుతో ప్రత్యేక అవగాహన బైక్ ర్యాలీని బంజారా హిల్స్‌లో నిర్వహించారు.వాస్కులర్,డయాబెటిక్ ఫుట్ కేర్ యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఫిట్‌నెస్ ఔత్సాహికులు మాసబ్ ట్యాంక్ పోలీసుల తో సహా వందలాది మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫిట్‌నెస్, ముందస్తు స్క్రీనింగ్ నివారణ ఆరోగ్య సంరక్షణ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా ర్యాలీలో భాగమయ్యారు. రెనోవా సెంచరీ హాస్పిటల్స్, బంజారా హిల్స్ నుంచి ప్రారంభమై ఖాజాగూడ రోడ్డువరకు కొనసాగిన ఈ బైక్ ర్యాలీని క్లినికల్ డైరెక్టర్ %-% న్యూరోసర్జరీ, న్యూరోమోడ్యులేషన్, డా. సయ్యద్ అమీర్ బాషా పాస్పోల రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, సిఓఓ రవీంద్రనాథ్ గరగ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎచ్ఓడి డా.ప్రీతి శర్మ, సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జన్, రెనోవా సెంచరీ హాస్పిటల్స్, మాట్లాడుతూ, డయాబెటిక్ పాద సమస్యల వల్ల జరిగే ఐదేళ్ల మరణాలు, ప్రత్యక్ష ఖర్చు క్యాన్సర్‌తో పోల్చదగినవని తెలిపారు. ప్రస్తుతం మనం అవగాహన రైడ్ చేస్తున్న ఈ సమయంలో, ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ఒకరు కాలును కోల్పోతున్నారు. ఎందుకంటే గణాంకాల ప్రకారం ప్రతి 20 సెకన్లకూ డయాబెటిస్ కారణంగా ఒక లోవర్ లింబ్ ఆమ్ప్యుటేషన్ జరుగుతోంది. ఈ మహమ్మారిని ఎదుర్కొనేందుకు నివారణ, ముందస్తు రోగ నిర్ధారణ ఉత్తమ మార్గాలు. శరీరం ఏమి చెబుతుందో వినండి, గమనించండి. నిరంతర కాళ్ల నొప్పి, కాళ్ల వాపు, కాళ్ల రంగు మారడం, పూతలు వంటి ముందస్తు హెచ్చరిక సంకేతాలను విస్మరించవద్దు.రెనోవా సెంచరీ హాస్పిటల్స్ లో ప్రత్యేకమైన మల్టీ-డిసిప్లినరీ డయాబెటిక్ ఫుట్ క్లినిక్‌ను ఏర్పాటు చేసి, మధుమేహ పాద సమస్యల చికిత్సకు సమగ్ర సంరక్షణ అందిస్తున్నామని డా.ప్రీతి శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సయ్యద్ అమీర్ బాషా పాస్పోల, క్లినికల్ డైరెక్టర్,న్యూరోసర్జరీ, న్యూరోమోడ్యులేషన్, డా. కె. కృష్ణ ప్రభాకర్, డైరెక్టర్, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, డా. వారిస్, సెంటర్ హెడ్, డా. షరీఫ్, వైస్ ప్రెసిడెంట్, మెడికల్ సర్వీసెస్, సహా పలువురు వైద్యులు, నర్సింగ్, పారా-మెడికల్, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది అలాగే హార్లే-డేవిడ్సన్ బంజారా చాప్టర్ ప్రతినిధులు పాల్గొన్నారు.




## నగరంలో 'ఫుట్‌ప్రింట్స్ డేకేర్, ప్రీస్కూల్' ప్రారంభం

**- దక్షిణ భారతదేశంలో విస్తరణలో ఒక ముందడుగు**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశంలో అత్యంత నమ్మకం గల ప్రాథమిక విద్యా సంస్థలలో ఒకటైన 'ఫుట్‌ప్రింట్స్ డేకేర్ %డ% ప్రీస్కూల్' హైదరాబాద్‌లోని కొత్త కేంద్రాన్ని ప్రారంభించింది. దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఈ సంస్థ 2026 నాటికి దేశవ్యాప్తంగా 325 కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ప్రారంభోత్సవం సందర్భంగా రెండు నుంచి ఐదేళ్ల పిల్లల కోసం ప్రత్యేకంగా రెండు ఇంటరాక్టివ్ సెషన్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫుట్‌ప్రింట్స్ సహ వ్యవస్థాపకులు, సీఈఓ రాజ్ సింగ్‌ల్ మాట్లాడుతూ హైదరాబాద్ యువ ఉద్యోగుల కుటుంబాలతో అత్యంత చురుకైన మార్కెట్లలో ఒకటిగా ఎదిగిందన్నారు. మా కంపెనీ ఆధ్వర్యంలో నడిచే ఈ కొత్త కేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఫుట్‌ప్రింట్స్‌లో పిల్లలకు, తల్లిదండ్రులకు భద్రతతో కూడిన భవిష్యత్‌కు సిద్ధం చేసే వాతావరణాన్ని అందించడమే లక్ష్యమన్నారు. ప్రతి తరగతి గది పిల్లలలో ఆసక్తిని, అన్వేషణను, వయస్సుకు తగినట్లు నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించేలా ప్రత్యేకంగా రూపకల్పన చేశామన్నారు.

## వనసమారాధనలతో కుల సంఘాల ఐక్యత తలసాని శ్రీనివాస్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వన భోజనాలు ఐక్యతను సూచించడంతో పాటు మనుషుల మధ్య స్నేహభావం పెంపొందిస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. కూకట్ పల్లి మలేషియా టౌన్ వేణు గోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన భోజన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ముందుగా వేణు గోపాల స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సమైక్యతకు, మానవ సంబంధాలు పెంపొందించుకోవడానికి కార్తీక సమారాధనలు దోహదపడతాయని అన్నారు. కార్తీక మాస వనసమారాధనలతో కుల సంఘాల మధ్య ఐక్యత పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 16 : పిల్లల్లో దాగిఉన్న ప్రతిభను సృజనాత్మకంగా ప్రోత్సహించడానికి బాలోత్సవ వేడుకలు ఎంతో దోహదపడతాయని రాజ్యసభ సభ్యుడు , బిజీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. నృత్య మాల నాట్య కళా వెల్ఫేర్ సొసైటీ , సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో బాలోత్సవ్ పేరిట చిల్డ్రన్స్ డే వేడుకలను రవీంద్ర భారతిలో నిర్వహించారు.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్. కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు విద్యార్థులపైనే ఆధారపడి ఉందన్నారు.



పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి కళలు దోహదం ుపడతాయని పేర్కొన్నారు. , సిరి ఆర్ట్స్ అకాడమీ అనేక విలక్షణమైన కార్యక్రమాలను చేపడుతూ.. కళలు, కళాకారులను ప్రోత్సహించడం సంతోష దాయకమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నృత్య గురువులు రాయప్రోలు సుబ్రహ్మణ్య శర్మ, బాలాజీ వర్మ, మాధవి శర్మ, డాక్టర్ నవ్య సంతోషి, కె.వి జ్యోతి, శ్రీదేవి, స్వప్న, హాసిని రెడ్డి, గుజరాతి స్వాతిలకు గురు సత్కారాలు చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ, ప్రముఖ నాట్య గురువు మీనా ఏలూరి,ప్రముఖ నాట్య గురువు డాక్టర్ ఎం. ఏకవీర , సంస్థ డైరెక్టర్ వీరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్య సేవలకు సహకారం

### –ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిరుపేదలకు వైద్య సేవలను అందించేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. మైలారగడ్డకు చెందిన ధాత్రిక రిషిక (22) అనారోగ్యంతో సతమతమమవుతూ, ఆర్థిక సాయం కోసం తపిస్తోండగా, ఈ సమాచారం తెలిసిన సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆమె చికిత్స నిమిత్తమై రూ. రెండు లక్షల మేరకు విలువు చేసే ఎల్.ఓ.సి. పత్రాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సమకూర్చి ఆదివారం తన కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ అత్యవసర సందర్భాల్లో సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు సీతాఫలమండిలోని తమ క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## కార్తీక మాసంలో శివారాధన అత్యంత విశేషమైనది : కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సాత్విక మాసం కార్తీక మాసంలో శివారాధన అత్యంత విశేషమైనదని కార్పొరేటర్ మాధవరం రోజాదేవి అన్నారు. ఆదివారం కూకట్‌పల్లిలోని వీర శైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో భక్తిపారవశ్యంతో కూడిన కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. రామలింగేశ్వర స్వామి (పాత శివాలయం) దేవస్థానం నందు, రామాలయం ఆర్చ్ సమీపంలో 10వ సామూహిక ఉమామహేశ్వర వ్రతాలు, సామూహిక శివ లింగ పూజలు, ప్రథమ,పునః లింగధారణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి ఆమె భర్త మాజీ కార్పొరేటర్ రంగారావు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుక ప్రారంభానికి ముందు, వీర శైవ లింగాయత్ సమాజం నిర్వాహకులు కార్పొరేటర్ దంపతులకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం, సమాజ సభాపతి, సభ్యులు, భక్తుల సమక్షంలో వారిని శాలువతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో



వీరశైవ లింగాయత్ సమాజం, కూకట్‌పల్లి పరిసరాల్లోని భక్తులు, సమాజ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసు రాదు డివిజన్ ఆదర్శనగర్ కాలనీలోని ఎరుకల నాంచారమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ఆది వారం జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌం డేషన్, యూత్ ఫర్ సేవ సంయుక్త ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ వైద్యులు 150 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు నరసింహమూర్తి, గణేష్, యూత్ ఫర్ సేవా కోఆర్డినేటర్ చరణ్, డబుల్ బెడ్ రూమ్ కాలనీ అధ్యక్షుడు గండికోట భీమరాజు, బి.సిద్ధు, క్రాంతి, సైదులు, లింగయ్య, దుర్గయ్య, మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు, విక్రమ్, మల్లారెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థులు వాలంటీర్లుగా పాల్గొన్నారు.

# యాదవులు సంఘటితం కావాలి

▸▸ సమాజం మేలు కోరే వారు యాదవులు ▸▸ మోకిళ్ల కార్తీక వన సమారాధన కార్యక్రమంలో

### బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃయాదవులందరూ సంఘటితం కావాల్సిన అవ సరం ఉందని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. సమాజం మేలు కోరే వారు యాదవులు అని, అలాంటి యాదవులు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మోకిళ్లలో ని వాటర్ ఫ్రాంట్ రిసార్ట్ లో రిటైర్డ్ ఐఏఎస్ విష్ణు ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వన బోజనాలు కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. వన బోజనాలు, పండుగలు, ఏర్పాటు చేసుకోవడం వల్ల యాదవుల్లో ఐక్యత ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ వక్తలు సుధాకర్ యాదవ్, నరేందర్ యాదవ్, గోవింద్‌రాజ్ యాదవ్, అఖిల భారత యాదవ సేవా సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బోయిన మహేష్ యాదవ్, యాదవ ఉద్యోగులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# వరుణ్ డెవలపర్స్ నుండి మరో ప్రతిష్టాత్మకమైన వెంచర్

### జైత్వారంలో కొత్తగా బ్రోచర్ లాంచ్ చేసిన వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్ నాయుడు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరియల్ వ్యాపారంలో మంచి పేరు ప్రతిష్టలు ఉన్న వరుణ్ డెవలపర్స్ వారు శ్రీ శైలం హైవే కందుకూరు జైత్వారంలో మరో ప్రతిష్టాత్మకమైన వెంచర్‌ను ప్రారంభిస్తున్నారు. అందుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆదివారం వరుణ్ డెవలపర్స్ సిఎండి డాక్టర్ కె. రమేష్ నాయుడు సంస్థ డైరెక్టర్స్‌తో కలిసి బ్రోచర్‌ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాయ్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ సుగుణరెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్స్ సంధ్య, వెంకటేష్, బాలక్రిష్ణ, కృష్ణారెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రామీణ విద్యార్థులకు అందుబాటులో పోటీ పరీక్షల బుక్స్ : సీహెచ్ శాంతి

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : చిక్కడపల్లి లైబ్రరీ సౌకరాయలపై పాఠకుల స్పందన ఇలా ఉంది..



1.అందుబాటులో బుక్స్ : సీహెచ్ శాంతి

లైబ్రరీకి వచ్చిన కొత్తలో సౌకర్యాలు లేకుండే. కానీ గత పదేళ్ళుగా లైబ్రరీలో అన్ని సౌకర్యాలను కల్పించారు. లైబ్రరీ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది.ప్రైవేట్ స్టడీ సెంటర్స్‌లాగా ఇరుగ్గా ఉండకుండా మంచిగా ఉంటుంది. విలేజీల నుండి వచ్చిన స్టుడెంట్స్‌కు అన్ని రకాల కాంపిటేటివ్ బుక్స్ అందుబాటులో ఉన్నాయి. యువతులకు సెక్యూరిటీ ఉంది. వాషింగ్ రూమ్స్ మరింత శుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉంది. డ్రింకింగ్ వాటర్ వద్ద గ్లాసులను, గొలుసులను మార్చాలి. పెట్టిన తరువాత వాటిని మార్చలేదు. హరేక్రిష్ణ ఫౌండేషన్ వారు ఇటీవల ఆదునికంగా మీల్స్,టిఫిన్ సెంటర్స్ పెట్టారు. వాటిని లైబ్రరీలో అందుబాటులో వుంచాలి.కర్రీస్‌ను కాస్త మెరుగ్గా ఉండేలా చూడాలి. పోటీపరీక్షలకు కోచింగ్ ఇచ్చే సెంటర్స్ వారు లైబ్రరీ విద్యార్థులకు ఉచితంగా నెలకో, వారానికో టెస్టులు, క్లాసులు తీసుకునేలా కోచింగ్ సెంటర్స్ యాజమాన్యం శ్రద్ధ తీసుకోవాలి.



2.అన్ని సౌకర్యాలు ఉన్నాయి : రజియా షేక్
బీఏ పూర్తి అయ్యింది. చిక్కడపల్లిలో నివాసం. గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్నాను. నెలరోజులుగా లైబ్రరీకి వస్తున్నా . ఇక్కడ చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు ఉన్నాయి. లైబ్రరీ బావుంది.

3.మాకు టైం పాస్ : కోట జనార్ధనరావు
నా పేరు కోట జనార్ధనరావు.రాంకోఠి నుండి సైకిల్‌పై ప్రతిరోజూ వస్తాను.ఇక్కడ ప్రశాంతంగా ఉండటమేగాక పెద్దవారైన మాకు టైంపాస్ కూడా.సౌకర్యాలు బావున్నాయి. మంచి పుస్తకాలు ఉన్నాయి.పదేళ్ళుగా వస్తున్నాను ఈ లైబ్రరీకి.

యండమూరి నవలలు కావాలి–మహ్మద్ అలీ
12యేళ్ళుగా లైబ్రరీకి వస్తున్నా. అప్పటికీ ఇప్పటికీ లైబ్రరీ చాలా మారింది.ఉద్యోగులు కూడా సహకరిస్తారు.నవలలు, ఫిక్షన్ బుక్స్ అందుబాటులో ఉన్నాయి. యండమూరి నవలలు,మల్లాది వెంకట కృష్ణమూర్తి నవలలు, కొత్త రచయితల పాపులర్ నవలలు ఉంటే బావుంటుంది.కొత్తనవలలు కావాలి.రోజు 4నుండి 5గంటలు లైబ్రరీలోనే చదువుకుంటాను.

5.బయో టెక్నాలజీ బుక్స్ కావాలి–బి.ధరణి
నా పేరు ధరణి.అంబర్‌పేట నుండి వస్తున్నా. ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ .3నెలలుగా లైబ్రరీకి వస్తున్నా..బావుంది. బయోటెక్నాలజీ బుక్స్ కొత్తవి కావాలి. చదువుకోవడానికి ప్రశాంతంగా ఉంది. పోటీపరీక్షలకు ప్రిపేర్ అవుతున్నా!



## ఉపాధ్యాయ,విద్యారంగ, సామాజిక ఉద్యమాల నేత - కే నారాయణకు జోహార్లు టీపీటీఎఫ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ, సామాజిక ఉద్యమాల నాయకులు కే.నారాయణ శనివారం రాత్రి 11 గంటలకు క్యాన్సర్ సమస్యతో బాధపడుతూ రంగారెడ్డి జిల్లా నల్లగండ్ల లోని తన కూతురు ఇంటి వద్ద మరణించారు. ఆదివారం ఉదయం అంత్య క్రియలు నల్లగండ్లలో నిర్వహించారు. నారాయణ గారు ప్రస్తుత రాజన్న సిరిసిల్లా జిల్లాలోని మారుమూల పల్లెటూరు ఓబులాపురంలో జన్మించారు.
నారాయణ పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల సమస్యల కోసం 1971లో పీఆర్టీయూ సంఘ వ్యవస్థాపనకు కృషి చేశారు.ఆంధ్రప్రదేశ్ లో పీఆర్టీయూ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పనిచేశారు.
ఉపాధ్యాయ,ఉద్యోగ, విద్యారంగా , సామాజిక సమస్యల పరిష్కారం కొరకు ఆనాటి పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని త్యజించి ఒక ప్రగతిశీల ఉపాధ్యాయ ఉద్యమం , సామాజిక ఉద్యమం తెలంగాణ ప్రాంతానికి అవసరమని భావించి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ను తెలంగాణ ప్రాంతానికి విస్తరించడంలో కే నారాయణ విశేషమైన కృషిచేసినారు.కామన్ స్కూల్ విద్యావిధానం, శాస్త్రీయవిద్యా విధానం కొరకు జరుగుతున్న ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ఉపాధ్యాయుల ప్రమోషన్ లు, ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించడంలో క్రియాశీల పాత్ర పోశించారు.మంచి ఉపన్యాసకులు. సంఘం నిర్ణయం మేరకు ఉపాధ్యాయ ఉద్యోగాన్ని వదిలి ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసి విద్యారంగం వైపు నిలబడ్డ నిస్వార్థపరుడు. అనంతరం డిగ్రీ కాలేజి లెక్చరర్ ఉద్యోగాన్ని సాధించారు.
ఉద్యోగ విరమణ అనంతరం న్యాయవాదిగా న్యాయపోరాటమే చేశాడు తప్ప డబ్బు కోసం ఆశపడని నిస్వార్థ వ్యక్తి. నారాయణ మరణం చాలా బాధాకరం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫెడరేషన్ శ్రేణులు జీర్ణించుకోలేని పరిస్థితి. ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఆదర్శప్రాయుడు. తొలితరం పోరాట నాయకుడు.ప్రజాస్వామిక ఉద్యమాలకు, విద్యారంగ ఉద్యమాలకు తీరని లోటుగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ భావిస్తున్నది.ఉద్యమాల నాయకుడు నారాయణ గారు లేరు అనే మాట తీవ్రమైన దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. కామ్రేడ్ నారాయణ మరణం పట్ల టి పి టి ఎఫ్ రాష్ట్ర కమిటీ సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. నారాయణ ఆశయ సాధన కోసం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) నిరంతరం పనిచేస్తుందని,వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలుపుతూ వారికి జోహార్లు అర్పించారు. చకినాల అనిల్ కుమార్ , అధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, ప్రధానకార్యదర్శి టీపీటీఎఫ్, తెలంగాణ లు పాల్గొన్నారు.

# వైభవంగా ఆర్యవైశ్య కార్తీక వన భోజన మహోత్సవం

▶▶ సామూహిక రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు ▶▶ వాసవి మాతకు ప్రత్యేక పూజలు ▶▶ ఆట పాటలతో ఆర్య వైశ్యుల సందడి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో కార్తీక వన బోజన మహోత్సవం కార్యక్రమం వైభివంగా జరిగింది. ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం వాసవి ప్రార్ధన, వాసవి మాతకు ప్రత్యేక పూజలు, కార్తీక మాస విశేష కార్యక్రమాలు, సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతములు నిర్వహించారు. అనంతరం వన బోజన కార్యక్రమం జరిగింది. ఉత్సవాలలో భాగంగా మహిళలు, పిల్లలు ఆట పాటలతో రోజంతా సందడిగా గడిపారు. ఈ సందర్బంగా మహిళలు, పిల్లలకు వివిధ రకాల ఆటల, పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు తడకమళ్ల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి విట్టా వెంకటేశ్వర్లు, కోశాధికారి నంబూరి జోషి శ్రీనివాస్, ఆలయ కమిటి చైర్మన్ వేముల జయరాములు, ప్రధాన కార్యదర్శి అల్లాడి లక్ష్మినారాయణ, కోశాధికారి గుంతా వెంకటస్వామి, ఆర్య వైశ్య ప్రముఖులు, సభ్యులు, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, ఆర్య వైశ్య సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హక్కుల సాధన కోసం బిసిలం కలిసి కట్టుగా ముందుకు సాగుదాం

### రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమంలో వక్తలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నగరంలో ఆదివారం జరిగిన రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, బిసి జెఎసి నాయకులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, కుందారం గణేష్ చారిలు పాల్గొని బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు కలిసి కట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మనమెంతో మనకంత అనే నినాదంతో అధికారం సాధించే దిశగా మనం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపి హనుమంతరావు, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, గుజ్జ క్రిష్ణలు హక్కుల సాధన కోసం జరిగే బిసిల పోరాటం రాబోయే రోజుల్లో మరింత ఉధృతం కాబోతుందన్నారు. కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవంచి మురళి, సలహాదారులు కనపర్తి లక్ష్మణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల సతీష్‌చారి, ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్‌చారి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌చారి, లోకనాదం,యూత్ నాయకులు కౌలె అభిషేక్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నర్సింహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# వన మహొత్సవ ఆత్మీయ సదస్సు





హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసు రాదు పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వెల్లచెరువు ప్రాంగణంలో ద్వాదశి కార్తీక మాస వనమహొత్సవ ఆత్మీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నరసింహ హాజరై వారిని ఆప్యాయంగా పలకరించారు. ఆత్మీయ సదస్సును నిర్వహించడం ఆదర్శప్రాయకమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంజి సత్తయ్య, గంజి వెంకటేష్, రుద్ర లక్ష్మీ నరసింహ, సీతా వెంకటేశం, గజం సత్యనారాయణ, గుర్రం రమేష్, అప్పు సుదర్శన్, చిక్కభారతమ్మ, గంజి సాంబమూర్తి, పుట్టపర్తిని జ్ఞానేశ్వర్, గంజి సుధాకర్, గుర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్





అమీర్ పేట,మేజర్ న్యూస్:ఉచిత వైద్య శిబిరాలను పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు.అమీర్ పేట డివిజన్ పరిధిలోని శివబాగ్ కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.హాస్టల్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా శరీరంలోని ఆరోగ్య సమస్యలను గుర్తించవచ్చు అన్నారు.తద్వారా రాబోయే రోగాలను, అప్పటికే ఉన్న ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటికి తగిన చికిత్స అందించే వీలు కలుగుతుం దన్నారు.అందుకే పేద, మధ్య తరగతి వారు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అదే విధంగా పేదల ఆరోగ్య సంరక్షణ కోసం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,లయన్స్ క్లబ్ గవర్నర్ అమర్ నాథ్, బిఆర్ఎస్ నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి,కర్నాకర్ రెడ్డి, పీయూష్ గుప్తా, రామ్ నివాస్ బన్సాల్,గుడిగే శ్రీనివాస్ యాదవ్, జితేందర్ శుక్లా,గౌతమ్,మధు,నిర్వాహకులు ప్రదీప్ అగర్వాల్,మహేందర్ గుప్తా తదితరులున్నారు.

# యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 16) యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని ఆదివారం అమ్మ టీ మరియు టిఫిన్స్ హెూటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఏదో ఒక రంగంలో స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల నాయకుడు విష్ణు నాయక్, శంకర్, గోపాల్, నిల్య నాయక్, బాలు, హెూటల్ నిర్వాహకుడు విశాల్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో బ్రాహ్మణులకు సముచిత స్థానం

## -పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో బ్రాహ్మణులకు సముచిత స్థానం దక్కుతోందని పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేసన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రాహ్మణ శ్రీ వైష్ణవ రౌండ్ టేబుల్ సమావేశానికి నీలిమ ముక్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బ్రాహ్మణులకు ప్రాధాన్యం లభిస్తోందన్నారు. వైఎస్ఆర్ హయాంలో దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యం కోసం అర్చకులకు రూ.2,500 గౌరవ వేతనం చెల్లించారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో బ్రాహ్మణులు కీలకంగా వ్యవహరించారని చెప్పారు. గత ప్రభుత్వంలో బ్రాహ్మణులను విస్మరించడం వాస్తవమేనన్నారు .ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా బ్రాహ్మణ సంక్షేమానికి చర్యలు చేపడుతోందన్నారు.విద్యార్థులకు విదేశీ విద్య కోసం రూ.20లక్షల వరకు సహాయం చేస్తోందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారు ఆనందంగా జీవిస్తున్నారని నీలిమ తెలిపారు.

# సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 16) సమా జంలో పాత్రి కేయుల పాత్ర కీలకమని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజ నేయులు ముది రాజ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్య దర్శి గోపాల్ నాయక్ పేర్కొ న్నారు. జాతీయ పత్రికా దినో త్సవం పురస్కరిం చుకొని ఇటీవల టీయుడబ్ల్యుజె ఐజేయు యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన కుల్కచర్ల రిపోర్టర్ శివకుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. 33 సంవత్సరాలుగా పత్రిక రంగానికి శివకుమార్ సేవాలందించి రాజకీయాలకు అతీతంగా పెరుపొందారని , యూనియన్ గుర్తించి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేయడం అభినందనీయమన్నారు.

### శ్రావ్య శృతి నల్లూరి, ప్రేకాస స్టూడియో అధినేత సబిత మట్ల ఆధ్వర్యంలో స్వరాభిషేక స్వరోత్సవం

#### సోషల్ వెల్ఫేర్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ




కూకట్ పల్లి, మేజర్ న్యూస్ స్వరాభిషేకం ఆర్గనైజర్ ఫౌండర్ అడ్మిన్ శ్రావ్య శృతి ఆధ్వర్యంలో స్వరాభిషేకం స్వరోత్సవం కార్యక్రమం కూకట్ పల్లి లోని ప్రేకాస స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరఒకే సింగింగ్ మీట్ 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, ప్రముఖ గాయకుడు సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. గాయకులు పలువురు తన గాన, గంధర్వ, కంఠంతో శ్రోతలను ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా ఉప్పు సత్యనారాయణ మాట్లాడుతూ ఆధ్వర్యంలో స్వరాభిషేకం స్వరోత్సవం కరవోకే సింగింగ్ మీట్ 2025 కార్యక్రమం స్వరాభిషేకం ఆర్గనైజర్ ఫౌండర్ మరియు అడ్మిన్ శ్రావ్య శృతి నల్లూరి అద్భుతంగా నిర్వహించారని కొనియాడారు. కరవోకే సింగింగ్ మీట్ 2025 కార్యక్రమంలో సీనియర్ గాయకుల నుంచి అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని మధురమైన గానాలను ఆలపించి మానసికోత్సవాన్ని, ఉల్లాసాన్ని కలిగించారని కొనియాడారు. ఇదిలా ఉండగా స్వరోత్సవం కార్యక్రమం 2025 పర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ గా ఎంపికైన ప్రముఖ సింగర్ ఎన్నారై శ్రీ దివ్య సుర్నిది కి ఘన సత్కారం జరిగింది. కరవోకే సింగింగ్ మీట్ 2025 కార్యక్రమంలో వి ఎస్ టి జనరల్ మేనేజర్ వెంకటేశ్వర రావు, సంతోష్, అవుగన నాగభూషణ్, జన విగ్నేష్, శ్రీనివాస్ రెడ్డి, ఉష, రిటైర్డ్ ఆఫీసర్ రామకృష్ణ, వినయ్, కార్తికేయ, నరహరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వరాభిషేకం 8వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆర్గనైజర్, ఫౌండర్ మరియు అడ్మిన్ శ్రావ్య శృతి ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావ్య శృతి మరియు పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ ఎన్నారై శ్రీ దివ్య సుర్నిది, సీనియర్ జర్నలిస్ట్ బి.వెంకటేశ్వర్లు మరియు గాయకులను టీం స్వరాభిషేకం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇది ఇలా ఉండగా స్వరాభిషేకం స్వరోత్సవం కార్యక్రమానికి ప్రేకాస స్టూడియో అధినేతలు ప్రేమ్, సబిత మట్ల లు అమూల్యమైన సహకారాన్ని అందించడం అభినందనీయం.

### కీసరగుట్టలో గవరల కార్తీక వనభోజనం సందడి

కీసర, మేజర్ న్యూస్(నవంబర్, 16):కీసరగుట్టలో శ్రీ గౌరి గవర సేవా సంఘం (తిరుమలగిరి%-%హైదరాబాద్) ఆధ్వర్యంలో 35వ కార్తీక వన సమారాధన ఆదివారం ఘనంగా జరిగింది. జంట నగరాలు, భద్రాచలం, నాగార్జునసాగర్, అనకాపల్లి, విశాఖపట్నం వంటి ప్రాంతాల నుంచి దాదాపు 2 వేల మంది గవరలు హాజరై కార్యక్రమాన్ని సందడిగా మార్చారు. పాటలు, వినోద ఆటలు, కోలాటం, నృత్యాలు, తాడు లాగుడు వంటి సాంప్రదాయ కార్యక్రమాలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి.

ఈ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీల గోవింద సత్యనారాయణ 2026 సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవరల సాంప్రదాయం, ఐక్యత, సమాజ అభివృద్ధి పట్ల సంఘం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన నల్ల సురేంద్ర (ఛైర్మన్), మల్ల తులసి రాంబాబు (పశ్చిమ గోదావరి జిల్లా గవర సంఘం అధ్యక్షుడు), కంద్రేగుల ప్రవీణ్ (సినీ దర్శకుడు) 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం గవరలకు బీసీ హెూదా తొలగించడం అన్యాయమని తీవ్రంగా ఖండించారు. గవరలను తెలంగాణ బీసీ జాబితాలో తిరిగి చేర్చేందుకు సమాజం అంతా ఒకే మాటతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్16): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ అన్నారు.ఆదివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్,స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్సిములు యాదవ్ మాట్లాడుతూ,..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తుందని. ఈ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ఇక ముందు కూడా మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కృషితో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




దుండిగల్ మేజర్ న్యూస్ : ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని వారు విన్నవించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం పలు శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చే ప్రతీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

# 154వ జ్ఞాన మాల కార్యక్రమం

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ఓల్డ్ విలేజ్ లో 154వ జ్ఞాన మాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం అన్మగల్ హయత్ నగర్ లో తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, వివిధ సంఘాల నాయకులు, బస్తీ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించిన అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత బోడ నరసింహ, అన్మగల్ బస్తీ అధ్యక్షులు జెనిగె కుమార్, ఉపాధ్యక్షులు బోడ రవి, ఎల్బీనగర్ సర్కిల్ మాజీ వైస్ చైర్మన్ బోడ బిక్షపతి, బోడ యాదయ్య, తెలంగాణ ఉద్యమకారులు బట్టిల రవీందర్, నరేందర్ గౌడ్, వస్పూరి బలరాం కుర్మ, జెనిగె శంకరయ్య , గంగాని కిషన్, గిరిజన నాయకులు నందా నాయక్, కాటపాక బాబురావు, చెరుకూరి బాలరాజ్, బావాజీ వంశీ, దర్శనం నరసింహ, చెరుకూరి చేతన్, ఇతర ఉద్యమకారులు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన సర్ఫారాజ్ అహ్మద్, మొహమ్మద్ ఘౌసిఫ్ అహ్మద్, కాపు స్వరూపలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసారు. గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. ఆదివారం తన నివాసం వద్ద రెండు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తోఫిక్, మధు, బాబు, జబ్బార్, ఎండి ఆసిఫ్, షబ్బీర్, అంజద్ ఖాన్, మరియు లబ్ధిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం సక్సెస్










హయత్ నగర్, మేజర్ న్యూస్: నగర్ లోని ఆనంద్ నగర్ కాలనీలో ఆదివారం వివీర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సుమారు 400 మందికి షుగర్, బిపి, థైరాయిడ్ వంటి పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేసి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. బిజెపి సీనియర్ నాయకుడు బండారి భాస్కర్.ప్రేమ్. హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు చెనగోని శ్రీధర్ గౌడ్. సీనియర్ నాయకుడు భాస్కర్ సాగర్. గడ్డం బాలకృష్ణ. సీనియర్ రిపోర్టర్ నరేరమేష్. శ్రీరాములు శ్రీనివాస్. శ్రీనివాస్. బోడ శ్రవణ్. రాములు. భాస్కర్. ఆస్పత్రి చైర్మన్ ఉపేందర్ గౌడ్, మేనేజింగ్ డైరెక్టర్లు శ్రీకాంత్ యాదవ్, నాగబాబు, డైరెక్టర్ ధర్మతేజ గౌడ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్‌పై ఫిర్యాదు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ రామకృష్ణ నగర్ కాలనీలో అక్రమంగా సెల్ టవర్ నిర్మిస్తున్నారని, దీనివల్ల పిల్లలు, వృద్ధులు రేడియేషన్‌కి గురై అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగోని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు ఫిర్యాదు అందజేశారు. ఆదివారం కాలనీ అధ్యక్ష, కార్యదర్శి లు, ప్రజలు కలిసి సెల్ఫోన్ టవర్ నిర్మిస్తున్న చోట ధర్నాకు దిగారు. వారి ధర్నాకు కాంగ్రెస్ డిజైనర్ అధ్యక్షుడు మద్దతు పలికి వెంటనే సెల్ ఫోన్ సిగ్నల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# ఆక్సిమెడ్ గాస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవం



దుండిగల్ మేజర్ న్యూస్ : పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీ సుల్తాన్ పూర్ లోని మెడికల్ డివైస్ పార్క్ వద్ద ఆదివారం ఆక్సిమెడ్ గాస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఆక్సిమెడ్ గాస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించడం, క్రమం తప్పకుండా నిర్వహణ, పరికరాలను నిర్వహించడం, వాయువుల సరైన నిల్వ, నిర్వహణను నిర్ధారించడం తదితర భద్రత వంటి ముఖ్యమైన చర్యలను చూసుకోవాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.